క్లుప్తంగా

ధైర్యలక్ష్మికి ప్రత్యేక పూజలు

విజయనగరం రూరల్: మండలంలోని దుప్పాడ గంగానగర్‌లోని శ్రీ క్షేత్రమ్‌లో కొలువైన అష్టలక్ష్మీ సమేత ఐశ్వర్య వేంకటేశ్వరుని దేవాలయంలో ధైర్యలక్ష్మి అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు చామర్తి రమేష్ ఆచార్యులు, శ్రీనివాస్ రమేష్ ఆచార్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి స్నపనం, పంచామృతాభిషేకాలు, అర్చనలు చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు దుర్గాబాలాజీ, ఉమాదేవి దంపతులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ట్రై సైకిల్ అందజేత

విజయనగరం రూరల్: మండలంలోని దుప్పాడ గ్రామానికి చెందిన దివ్యాంగుడు నడుపూరు స్వామినాయుడుకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ఆదేశాల మేరకు జెడ్పీ నిధులతో మంజూరైన బ్యాటరీ ట్రై సైకిల్‌ను శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జొన్నవలస పీఏసీఎస్ అధ్యక్షుడు కెల్ల త్రినాథ్, వైఎస్సార్‌సీపీ నాయకుడు కరుమజ్జి రామలప్పుడు, వైస్‌సర్పంచ్ బద్రి బుజ్జి, మాజీ సర్పంచ్ సైలాడ పెంటయ్య, వైఎస్సార్‌సీపీ యువనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సందర్శన

విజయనగరం రూరల్: మండలంలోని రాకోడు పీహెచ్‌సీని జిల్లా మలేరియా నివారణ అధికారి వై.మణి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యులు, వైద్య సిబ్బందితో సమావేశమై పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాల్లో నమోదైన మలేరియా కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మలేరియా, టైఫాయిడ్ వంటి ఇతర వ్యాధులు ప్రబలకుండా ఉండాలంటే దోమలను నివారించాలని సూచించారు. గ్రామాల్లో ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారులు ఎస్‌బీ అఖిల, శ్రావణి, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్ ద్వారా సస్యరక్షణ

పూసపాటిరేగ: మండలంలోని రెల్లివలసలో మండల వ్యవసాయశాఖ, ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ ఆధ్వర్యంలో డ్రోన్‌తో సస్యరక్షణ కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కె. నీలిమ మాట్లాడుతూ, డ్రోన్ ద్వారా సస్యరక్షణ చర్యలు ఏవిధంగా చేయవచ్చునో వివరించారు. డ్రోన్ ద్వారా పురుగు మందు పిచికారీ వల్ల సమయం, ఖర్చు తగుతుందని చెప్పారు. కార్యక్రమంలో మహంతి శ్రీనివాసరావు, ఇజ్జిరోతు ఈశ్వరరావు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం



రక్తం ఇస్తున్న దాతలు

విజయనగరం ఫోర్ట్: రక్తదానం ప్రాణదానంతో సమానమని వాకర్స్ ఇంటర్నేషనల్ ఏరియా కోఆర్డినేటర్ జి. కృష్ణంరాజు అన్నారు. శుక్రవారం స్థానిక న్యూలైఫ్ బ్లడ్‌బ్యాంక్‌లో గాంధీ బ్లడ్‌డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సంర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన ప్రతి వ్యక్తీ మూడు నెలలకోసారి రక్తదానం చేయవచ్చన్నారు. కార్యక్రమంలో అబ్దుల్ రవూఫ్, గోవింద్ు పాల్గొన్నారు.

మద్యం విక్రయిస్తే చర్యలు తప్పవు

నెల్లిమర్ల: మద్యం విక్రయాలు చేపడితే చర్యలు తప్పవని డీటీఎఫ్ సీఐ ఎన్. రాజేశ్వరి, ఎస్‌ఈబీ సీఐ జీఎస్ రాజశేఖరనాయుడు అన్నారు. మండలంలోని రామతీర్థం, కుమిలి జంక్షన్ వద్ద శుక్రవారం నిర్వహించిన తనిఖీల్లో ఓ వ్యక్తి నుంచి 40 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

గురజాడ ఉత్తమ కవితా పురస్కార విజేతలు వీరే

విజయనగరం టౌన్: మహాకవి గురజాడ అప్పారావు వర్ధంతి (నవంబర్ 30)ని పురస్కరించుకుని గురజాడ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన జాతీయస్థాయి కవితల పోటీల్లో పది మంది కవులను పురస్కారాలకు ఎంపికచేసినట్లు సమాఖ్య ప్రతినిధి కాపుగంటి ప్రకాష్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపికైన వారిలో కిలపర్తి దాలినాయుడు (సాలూరు), కుప్పిలి వెంకటరాజు (ఆమదాలవలస), సాలూరు సంతోషి (విజయనగరం), దేశరాజు (హైదరాబాద్), సయ్యద్ జవహర్ అహ్మద్ (కర్నూల్), రత్నాల బాలకృష్ణ (విజయనగరం), సరికొండ నరసింహరాజు (నాగార్జునసాగర్), లోగిస లక్ష్మీనాయుడు (సింహాచలం), అల్లంశెట్టి శ్రీనివాసరావు (విశాఖపట్టణం), చిక్కొండ రవి, వనపర్తి (తెలంగాణ)లను ఎంపికచేశామన్నారు. కవితా పోటీల్లో 90 మంది పాల్గొన్నారన్నారు. న్యాయ నిర్ణేతలుగా డాక్టర్ జక్కు రామకృష్ణ, మానాప్రగఢ సాహితి, ప్రాచీన విశిష్ట తెలుగు విశ్వవిద్యాలయం సంచాలకులు డాక్టర్ మాడభూషి సంపత్‌కుమార్, రావి రంగారావు (నెల్లూరు), నవసాహితీ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షుడు సూర్యప్రకాశరావు (చెన్నై) వ్యవహరించారు. ఎంపికైన వారికి ప్రశంసాపత్రం, జ్ఞాపిక, రూ. 2వేలు పారితోషికాన్ని అందజేస్తామని పేర్కొన్నారు. డిసెంబర్ 3వ తేదీన ఆస్కార్ అవార్డ్ గ్రహీత చంద్రబోస్‌కు గురజాడ సమాఖ్య సమర్పించే గురజాడ విశిష్ట పురస్కార ప్రదానోత్సవ సభలోనే హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దుర్గాప్రసాద్, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, కలెక్టర్ నాగలక్ష్మి చేతుల మీదుగా సత్కరిస్తామన్నారు.

జగనన్నే మళ్లీ సీఎం కావాలి..

● ఎమ్మెల్యే బడ్డుకొండ, ఎమ్మెల్సీ పెనుమత్స

నెల్లిమర్ల రూరల్: నవరత్న పథకాల ద్వారా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మరోసారి అధికారంలోకి వస్తే పేదలు సుఖ,సంతోషాలతో ఉంటారని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు అన్నారు. మండలంలోని రామతీర్థం సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ముందుగా సచివాలయాన్ని సందర్శించి...గ్రామ పరిధిలో అమలు చేసిన సంక్షేమ పథకాల లబ్ధికి సంబంధించిన ప్రచార బోర్డును ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అమ్మఒడి, చేయూత, వాహనమిత్ర, రుణమాఫీ వంటి దాదాపు 33 సంక్షేమ కార్యక్రమాల ద్వారా పేదల జీవన ప్రమాణాలను పెంచేందుకు జగన్ మోహన్ రెడ్డి అవిశ్రాంతంగా శ్రమిస్తున్నారన్నారు. గతంలో తన పార్టీ మ్యానిఫెస్టోను వెబ్‌సైట్ నుంచి తొలిగించిన చంద్రబాబు ఇప్పుడు మరోసారి దొంగ హామీలతో పవన్ కల్యాణ్‌ను వెంటేసుకొని ప్రజల్లోకి వస్తున్నారన్నారు. ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రామతీర్థం సచివాలయ పరిధిలో డీబీటీ, నాన్ డీబీటీ కింద రూ.18.98 కోట్లు, అభివృద్ధి కార్యక్రమాలకు రూ.46.11 లక్షలు ఖర్చు చేశామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములనాయుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చనమళ్ల వెంకటరమణ, టూరిజం బోర్డు డైరెక్టర్



నెల్లిమర్ల రూరల్: రామతీర్థంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద పార్టీ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ, ఎమ్మెల్సీ పెనుమత్స, తదితరులు

రేగాన శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ పతివాడ సత్యనారాయణ, సర్పంచ్ గేదెల రామచిరంజీవి, నాయకులు కంచరాపు రాము, తర్లాడ దుర్గారావు, అధికారులు పాల్గొన్నారు.

సంక్షేమ రాజ్యం కోసం సీఎం జగన్ అవసరం..

డెంకాడ: రాష్ట్రంలో సంక్షేమ రాజ్యం కొనసాగాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని చింతలవలస గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు మాట్లాడుతూ, చింతలవలస-1 సచివాలయం పరిధిలో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సీఎం అయినప్పటి నుంచి ఇంతవరకూ వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు 16 కోట్ల 66 లక్షల, 63 వేల 887 రూపాయలు పంపిణీ చేశారన్నారు. అలాగే అభివృద్ధి కార్యక్రమాల ద్వారా రూ.2.85 కోట్లు ఖర్చు చేశారని చెప్పారు.

జెండా ఆవిష్కరణ..

మండల కేంద్రమైన డెంకాడలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, డెంకాడ పీఏసీఎస్ అధ్యక్షుడు రొంగలి కనకసింహాచలం ఆవిష్కరించారు. అనంతరం పలు ఇళ్లకు వెళ్లి ప్రభుత్వం ఆయా కుటుంబాలకు అందించించి లబ్ధిని వివరించి, అభిప్రాయాలను సేకరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్మునాయుడు, ఎంపీడీఓ స్వరూపారాణి, జేసీఎస్ కన్వీనర్ సారిక గౌరి, నాయకులు, సచివాలయ అధికారులు, సిబ్బంది, వలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

మళ్లీ జగనే సీఎం కావాలి..

పూసపాటిరేగ : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తున్నందున ఆయనే మళ్లీ సీఎం కావాలని మండల పరిషత్ అధ్యక్షురాలు మహంతి కల్యాణి అన్నారు. పూసపాటిరేగ -2 సచివాలయం పరిధిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, గ్రామ పరిధిలో సుమారు 22 కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పి.అప్పలనాయుడు, జెడ్పీటీసీ సభ్యురాలు మహంతి సీతాలక్ష్మి, వైస్ ఎంపీపీ ఎన్.సత్యనారాయణరాజు, జేసీఎస్ కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు దాడిశెట్టి త్రినాథరావు, కొత్తకోట శ్రీరాములు, మహంతి లక్ష్మణరావు, టి.సీతారాం, రౌతు సాయికుమార్, శాంతాటి శ్రీనివాసరావు, ఎంపీడీఓ ఎం. రాధిక, కార్యదర్శి వెంకటరావు, ధనంజయరావు తదితరులు పాల్గొన్నారు.



డెంకాడ: చింతలవలస సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావాలి..

నెల్లిమర్ల: సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగాలంటే తప్పనిసరిగా మళ్లీ వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ డాక్టర్ పీవీవీ సూర్యనారాయణరాజు అన్నారు. మొయిద జంక్షన్ వద్ద జరిగిన కార్యక్రమంలో భాగంగా పార్టీ జెండా ఎగురవేశారు. అనంతరం ప్రజలకు చేకూరిన లబ్ధిని వివరిస్తూ పొందుపరిచిన బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నగర పంచాయతీ అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ బంగారు సరోజిని,, వైస్ చైర్మన్లు సముద్రపు రామారావు, కారుకొండ వెంకట కృష్ణారావు, పార్టీ జిల్లా కార్యదర్శి గంటా సత్యానారాయణ, నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జానా ప్రసాద్, రోడ్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నౌపడ శ్రీనివాసరావు, కౌన్సిలర్లు చిక్కాల సంతోష్‌కుమార్, పైల భారతి, మొయిద శ్రీనివాసరావు, మైపాడ ప్రసాద్, మజ్జి గణేష్, బూర సత్తిబాబు,తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ పాలన కొనసాగాలి...

భోగాపురం: వైఎస్ జగన్ మోహన్‌రెడ్డే మరోసారి ముఖ్యమంత్రిగా కొనసాగాలని ప్రజలు కోరుకుంటున్నారని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. భోగాపురం సచివాలయం-2 పరిధి అప్పన్నపేటలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కోశాధికారి కందుల రఘుబాబు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి, పడాల భానుప్రకాష్, పడాల శ్రీనివాసరావు, సుందర హరీష్, కొమ్మూరు సుభోషణరావు, అప్పురభుక్త పైడినాయుడు, కిలారి వెంకటరమణ, పడాల శ్రీనివాసరావు, కొయ్య బంగారాజు, పోతిరెండి గోపి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రదాత సీఎం జగన్...

విజయనగరం రూరల్: పేద, బడుగు, బలహీనవర్గాల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ ప్రదాత అని ఎంపీపీ అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు నడిపేన శ్రీను అన్నారు. మండలంలోని గుంకలాంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు కెల్ల శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ కర్రోతు నారాయణ, సర్పంచ్ కునుకు వెంకటరావు (నాగరాజు), పార్టీ నాయకులు సత్యనారాయణ, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



పూసపాటిరేగ -2 సచివాలయంలో సంక్షేమబోర్డును ప్రారంభిస్తున్న ఎంపీపీ కల్యాణి, తదితరులు



భోగాపురం: వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా కోశాధికారి కందుల రఘుబాబు, మండల కన్వీనర్ ఉప్పాడ, తదితరులు



విజయనగరం రూరల్: కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ అప్పలనాయుడు

ఆరోగ్య ప్రదాత సీఎం జగనన్న

● నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి

విజయనగరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆరోగ్య ప్రదాత అని నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అన్నారు. నగరంలోని కొత్తపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అరకాలగెడ్డవీధి పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్య పరీక్షలు ఏ విధంగా చేస్తున్నారు.. రోగులకు మందులు ఇస్తున్నదీ, లేనిదీ పరిశీలించారు. అలాగే స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహారాల స్టాళ్లను పరిశీలించి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అనంతరం మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. అందులో భాగంగానే జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని రూపొందించి అమలు చేస్తున్నారని చెప్పారు. ఇప్పటివరకు నగరంలో 18 వేలకు పైబడి ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను వినియోగించుకున్నారని తెలిపారు. విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్న గొప్ప నాయకుడు జగనన్న అని కొనియాడారు. కార్యక్రమంలో కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ ప్రసాదరావు, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు పట్టా ఆదిలక్ష్మి, కనకల నాగవల్లి, వైఎస్సార్‌సీపీ నాయకులు తోనంగి జగన్నాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



వైద్యసేవలపై ఆరా తీస్తున్న నగర మేయర్, డిప్యూటీ మేయర్

డ్రోన్ ద్వారా ఎరువుల పిచికారీ

భోగాపురం: మండల కేంద్రంలో డ్రోన్ ద్వారా శుక్రవారం ఎరువులు పిచికారీ చేశారు. ఏఓ హరికృష్ణ ఆధ్వర్యంలో గరుడ ఏరోస్పేస్ కంపెనీ ప్రతినిధులు వరి, మొక్కజొన్న, వేరుశనగ పంటలకు డ్రోన్ల ద్వారా ఎరువులు ఎలా వేయాలో వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి, పడాల శ్రీనివాసరావు, పడాల భానుప్రకాష్, కొమ్మూరు సుభోషణరావు, సుందర హరీష్, గరుడ కంపెనీ ప్రాజెక్ట్ మేనేజర్ జస్టిస్ జయకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



డ్రోన్ ద్వారా ఎరువులు వేయు విధానంపై రైతులకు అవగాహన కల్పిస్తున్న గరుడ ఏరోస్పేస్ కంపెనీ సిబ్బంది

హరిత దీపావళిపై అవగాహన

నెల్లిమర్ల రూరల్: మండలంలోని కొండవెలగాడ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏపీ గ్రీన్‌కోర్ కార్యక్రమంలో భాగంగా హరిత దీపావళిపై విద్యార్థులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెచ్ఎమ్ రమణ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు శబ్ధ, గాలి కాలుష్యం లేకుండా దీపావళి పండగను జరుపుకోవాలన్నారు. రసాయనాలతో తయారు చేసిన టపాసుల కారణంగా అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని, స్వచ్ఛమైన గాలి కాలుష్యమవుతుందన్నారు. సంప్రదాయం ప్రకారం దీపాలు వెలిగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



హరిత దీపావళిపై అవగాహన కల్పిస్తున్న హెచ్ఎం రమణ, తదితరులు

ప్రజలందరి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

● ఎమ్మెల్యే బడ్డుకొండ, ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స

నెల్లిమర్ల: రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికీ సంక్షేమం అందించడమే సీఎం జగన్ మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ డాక్టర్ పీవీవీ సూర్యనారాయణరాజు అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని మొయిద జంక్షన్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, తదితరులు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. నాలుగున్నరేళ్ల వైఎస్సార్‌సీపీ హయాంలో ఒక్కో కుటుంబానికి కలిగిన లబ్ధిని వివరిస్తూ, ముఖ్యమంత్రి సందేశంతో కూడిన బుక్‌లెట్లను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిను రెండు కళ్లుగా భావించి పనిచేస్తోందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా పేద ప్రజల కోసం పథకాలు అమలు చేస్తున్న ఘనత జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని కొనియాడారు. సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో కూడా వైఎస్సార్‌సీపీనే గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ పట్టణశాఖ అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్‌పర్సన్ బంగారు సరోజిని, వైస్ చైర్మన్లు సముద్రపు రామారావు, కారుకొండ వెంకట కృష్ణారావు, పార్టీ జిల్లా కార్యదర్శి గంటా సత్యనారాయణ, కౌన్సిలర్లు చిక్కాల సంతోష్‌కుమార్, మొయిద శ్రీనివాసరావు, బి. సంధ్యారాణి, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జానా ప్రసాద్, నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ ఎం. వాసు, జేసీఎస్ కన్వీనర్ మజ్జి గణేష్, తదితరులు పాల్గొన్నారు.



నెల్లిమర్ల: గాంధీనగర్‌కాలనీలో గడప గడపకు.. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బడ్డుకొండ, ఎమ్మెల్సీ సురేష్‌బాబు

జగనన్నతోనే సంక్షేమం..

విజయనగరం రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే సంక్షేమం సాధ్యమని ఎంపీపీ మామిడి అప్పలనాయుడు అన్నారు. మండలంలోని కోరుకొండపాలెంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సంక్షేమ లబ్ధిని వివరించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని ఎంపీపీ తెలిపారు. పేదల సంక్షేమానికి, గ్రామాల అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని కొనియాడారు. కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ డి.తిరుపతినాయుడు, సర్పంచ్ బోని కృష్ణ, గ్రామ సచివాలయ సిబ్బంది, వైఎస్సార్‌సీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



విజయనగరం రూరల్: లబ్ధిదారులకు సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎంపీపీ అప్పలనాయుడు

16న గడప గడపకు.. ముగింపు సభ

నెల్లిమర్ల రూరల్: మండలంలోని ఒమ్మిలో ఈ నెల 16న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ముగింపు సభ నిర్వహించనున్నట్లు ఎంపీపీ అంబళ్ల సుధారాణి తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ, మండల వ్యాప్తంగా అన్ని సచివాలయాల్లోనూ గడప గడపకు కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయన్నారు. ఈ నెల 16న ఉదయం 10 గంటల నుంచి ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ఆధ్వర్యంలో ముగింపు కార్యక్రమం ప్రారంభమవుతుందని.. జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్సీ పీవీవీ సూర్యనారాయణరాజు, నియోజకవర్గ పరిశీలకుడు అంధవరపు సూరిబాబు హాజరవుతారన్నారు. మండల స్థాయి అధికారులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

14న విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక

నెల్లిమర్ల: ఈ నెల 14న మండల కేంద్రంలో విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు ఈఈ హరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెల్లిమర్ల పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన వినియోగదారులు ఈ వేదిక ద్వారా తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. స్థానిక థామస్‌పేట సబ్‌స్టేషన్ వద్ద నున్న ట్రాన్స్‌కో కార్యాలయంలో కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

మరింత పారదర్శక సేవలు

విజయనగరం అర్బన్: బ్యాంకింగ్ సేవలను పారదర్శంగా అందించేందుకు సాంకేతికత జోడిస్తున్నామని, ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ సీఈఓ కె.జనార్దన అన్నారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో ఇ-ఆఫీస్ సేవలను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మొదటిసారిగా డీసీసీబీలోనే ఇ-సేవలు ప్రారంభయ్యాయన్నారు. ఇ-ఆఫీస్ సేవలపై బాలకృష్ణ, శంకర్ అవగాహన కల్పించారు. సమావేశంలో ఆప్‌కాబ్ జనరల్ మేనేజర్, డీసీసీబీ ఓఎస్‌డీ జీఎస్ఎన్ రాజు, డీసీసీబీ జీఎంలు కేవీవీఆర్ఎన్ఎస్ వాసు, సీహెచ్ ఉమామహేశ్వరరావు, డీసీఎంలు బీఎస్ఎస్ ప్రసాద్, రామకృష్ణ, లక్ష్మణరావు, పీవీఎస్ రామారావు, ఎంజీఎంలు రామ్మోహన్, శ్రీనివాసుల నాయుడు, మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

నెల్లిమర్ల రూరల్: మండలంలోని సతివాడ పీఏసీఎస్‌లో ఆర్థిక అక్షరాస్యతపై రైతులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక డీసీసీబీ బ్రాంచ్ మేనేజర్ రజని మాట్లాడుతూ.. రైతులకు, బ్యాంక్ ఖాతాదారులకు లావాదేవీల పట్ల అవగాహన ఉండాలన్నారు. పంట పెట్టుబడుల నిమిత్తం బ్యాంకు రుణాలు ఇస్తుందని.. పంట విక్రయించిన తర్వాత రుణం తీర్చాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ రేవళ్ల శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు రెడ్డి సత్యనారాయణ, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న డీసీసీబీ బ్రాంచ్ మేనేజర్ రజని

'దీపావళి' విషాదం కాకూడదు..

భోగాపురం: దీపావళి పండుగ అందరి ఇళ్లల్లో వెలుగులు నింపాలే తప్ప విషాదం కాకూడదని సుందరపేట సీహెచ్‌సీ ప్రధాన వైద్యాధికారి వెంకటేష తెలిపారు. శుక్రవారం స్థానిక ఆస్పత్రి ఆవరణలో ఆయన మాట్లాడుతూ.. బాంబులు, చిచ్చుబుడ్లు కాల్చేటప్పుడు చిన్నారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కొందరు తల్లిదండ్రులు అతి గారాభంతో చిన్నారులచే బాంబులు ముట్టిస్తుంటారని.. ఏమాత్రం ప్రమాదం జరిగినా చిన్నారుల జీవితం నాశనమవుతుందని హెచ్చరించారు. కాటన్ దుస్తులు ధరించి మందుగుండు కాల్చాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీహెచ్‌సీ ప్రధాన వైద్యాధికారి వెంటేష్

ధాన్యం కొనుగోలుపై అవగాహన

నెల్లిమర్ల: మండల కేంద్రంలోని వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో వ్యవసాయ సలహా మండలి సమావేశం శుక్రవారం నిర్వహించారు. వ్యవసాయ సలహా మండలి చైర్మన్ జమ్ము అప్పలనాయుడు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఏఓ ఎం.పూర్ణిమ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియ మీద అవగాహన కల్పించారు. తేమశాతం 17 శాతం కంటే తక్కువ ఉండాలన్నారు. మద్దతు ధర క్వింటాకు సాధారణ రకానికి రూ.2183, ఏ గ్రేడ్ రకానికి 2203 రూపాయలుగా ప్రభుత్వం ప్రకటించిందని చెప్పారు. అదేవిధంగా జీపీఎస్ అమర్చబడిన వాహనాలలో మాత్రమే ధాన్యం రవాణా చేయాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి, ఉద్యానవన శాఖాధికారి, నీటిపారుదల ఏఈ, ఏఈఓ సభ్యులు పాల్గొన్నారు.



సలహా మండలి సమావేశంలో మాట్లాడుతున్న ఏఓ పూర్ణిమ

కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయాలి

● ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి డేగల అప్పలరాజు

విజయనగరం ఫూల్‌బాగ్: కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి డేగల అప్పలరాజు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం పిలుపు మేరకు రైతు సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి డేగల అప్పలరాజు ఆధ్వర్యంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎ. శ్రీనివాసరావును శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డేగల అప్పలరాజు మాట్లాడుతూ, ప్రభుత్వం కౌలు రైతులకు రుణాలు ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ.. బ్యాంకర్లు అలసత్వం వహించడం అన్యాయమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కౌలు రైతులకు ఎటువంటి గ్యారెంటీ లేకుండా రుణాలు ఇవ్వాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ పంట సాగుదారు హక్కుల చట్టం (2019)లో పేర్కొన్న నిబంధనల ప్రకారం కౌలు గుర్తింపుకార్డులు పొందిన రైతులకు ఏ ఇతర పత్రాలు లేకుండానే పంట రుణాలు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో సహాయ కార్యదర్శి పెదిరెడ్ల సూర్యనారాయణ పాల్గొన్నారు.



లీడ్‌బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేస్తున్న అప్పలరాజు